## వైకుంఠ ధామం స్థలానికి ప్రొసీడింగ్ ఇవ్వాలని కెటిఆర్‌కి వినతి



వైకుంఠధామంకి ప్రొసిడింగ్ ఇవ్వాలని మంత్రి కేటీఆర్‌ని కలిసిన మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

**కీసర,ఫిబ్రవరి28,ప్రభాతవార్తః** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 142,143లలో వైకుంఠధామం కోసం స్థలం కోసం ప్రొసిడింగ్‌ని ఇప్పించాలని రాష్ట్ర కార్మిఖ శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని సహకారంతో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ని మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. దీనికి మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించారని చైర్మన్ తెలిపారు. త్వరలోనే హెచ్ఎండిఏ ద్వారా ప్రొసిడింగ్ కాపీని ఇప్పిస్తానని హామీ ఇచ్చారని ఆమే తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ మేయర్ మేకల కావ్య తదితరులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ సీజ్ : ఎఎస్ఐ నారాయణ

**పెద్దేముల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్ అయిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎఎస్ఐ నారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. తాండూరు ప్రాంతానికి చెందిన ట్రాక్టర్ సోమవారం రాత్రి పెద్దేముల్ మండల పరిధిలోని మన్‌సాన్‌పల్లి వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న సమాచారం తెలుసుకున్న పోలీసులు మంబాపూర్ చౌరాస్తా వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్‌చేసి తహసిల్దార్‌కు అప్పగించినట్లు ఏఎస్ఐ తెలిపారు.



పట్టుబడ్డ ఇసుక ట్రాక్టర్

## దేశ అభ్యున్నతికి పాటుపడే పార్టీ కాంగ్రెస్ పార్టీయే

**-మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్**



హాత్ సే..హాత్ జోడో కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** నాటి నుంచి నేటి వరకు దేశ అభ్యున్నతికి పాటుపడే పార్టీ కాంగ్రెస్ పార్టీయేనని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. మంగళవారం మోమిన్‌పేట్ మండలం అమ్రాదికుర్దు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే..హాత్ జోడో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ...తెలంగాణ తెచ్చింది కేసీఆర్ కాదని..12 వందల మంది ఉద్యమకారులు బలిదానాలు చేసుకుంటే..కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ హృదయం చలించి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఎంతో కష్టపడి తెలంగాణ తెచ్చుకుంటే కేసీఆర్ అనే రాక్షసుని చేతిలో తెలంగాణ బంధీ అయ్యిందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాకముందు దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని మాట ఇచ్చి..తెలంగాణ వచ్చాక కేసీఆర్ గద్దెనెక్కి కుర్చున్నాడని మండిపడ్డారు. దేశ ప్రజల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రధానీ అయ్యే అవకాశం ఉన్నా..మన్మోహన్‌సింగ్ కు ప్రధానీ పదవి కట్టబెట్టి దేశాన్ని పరిపాలించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. మాట నిలబెట్టుకున్నా పార్టీ కాంగ్రెస్ అయితే..మాట తప్పిన పార్టీ టీఆర్ఎస్, బీజేపీ లని విమర్శించారు. బంగారు తెలంగాణ చేస్తానని మాట ఇచ్చి..వాళ్ళ కుటుంబాన్ని మాత్రమే బంగారు కుటుంబం చేసుకున్నాడని ఆరోపించారు. అప్పుల కుంపటి ప్రతి నెత్తిన పెట్టిన ఘనత మన కేసీఆర్ కే దక్కుతుందని, 5 లక్షల కోట్ల అప్పు తెలంగాణ వచ్చాక తెచ్చారని, దానికి వడ్డీ కట్టేందుకు పన్నుల రూపంలో ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారని విమర్శించారు. నిత్యావసర వస్తువులు ధరలు ఆకాశన్నంటాయని, సామాన్యుడు మూడు పూటల తిండి తినలేని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అవినీతి పాలనను అంతం చేసి సుభిక్షమైన పాలనను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ క్యాక్రమంలో కాంగ్రెస్ నాయకులు రఘుపతిరెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఊపేక్షించేది లేదు

**-ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి -పట్టణ ప్రకృతి వనం,నర్సరీల పరిశీలిన**
**-కంటి వెలుగు శిబిరం,డయాల్సిస్ సెంటర్‌ల తనిఖీ -కొడంగల్‌లో కలెక్టర్ నారాయణరెడ్డి ఆకస్మిక పర్యటన**



కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి



కొడంగల్‌లో నర్సరీని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**కొడంగల్,ఫిబ్రవరి 28ప్రభాతవార్త** అభివృద్ధి పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఊపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కొడంగల్ మున్సిపల్ కలెక్టర్ అకస్మిక తనిఖీలతో అధికారుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తించారు. పట్టణంలోని ప్రకృతి వనం,నర్సరీ,కంటి వెలుగు శిబిరం ,డయాల్సిస్ సెంటర్లను అకస్మిక తనిఖీ చేసి సిబ్బంది పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ముందుగా మార్కెట్‌యార్డు సమీపంలో 2 ఎకరాల స్థలంలో నిర్మిస్తున్న వెజ్ నాన్ వెజ్ మార్కెట్ యార్డ్ పనుల పురోగతిని పరిశీలించి అవసరమైన ఇసుక అందించడం జరుగుతుందని, పనులను నిరంతరంగా కొనసాగిస్తూ నాణ్యమైన పనులు చేపట్టి ఏప్రిల్ మాసాంతం వరకు పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. అనంతరం పట్టణంలోని లాహోటీకాలనీల గల ప్రకృతి వనం,నర్సరీలను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. చెట్లకు సాసరింగ్ చేసి వేసవిలో ప్రతిరోజు నీరు పట్టాలన్నారు. హరితహారంలో నాటే మొక్కలు కనీసం 8-10 సైజు ఉండాలని సూచించారు. వచ్చే హరితహారంలో నాటేందుకు నర్సరీకి అవసరమైన 41వేల మొక్కలను అందుబాటులో ఉంచాలని అన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు శిబిరాల్లో ప్రతి ఒక ్కరు కంటి పరీక్షలు చేయించుకునేలా ఆశా,ఏఎన్ఎంలను ఇంటింటికి పంపి అవసరమైన ప్రజలను గుర్తించి క్యాంపులకు తీసుకురావాలన్నారు. శిబిరంలో ప్రజలకు అందుతున్న కంటి అద్దాలు,సేవల పట్ల ప్రజలను అడిగి తెలసుకున్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించి వైద్య సేవలు పొందుతున్న రోగులను పలకరించి వైద్య సేవలను అడిగి తెలసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించి పరిశీలించారు. లక్ష్యాలకు అనుగుణంగా వైద్యులు పనిచేయాలని, ఇక్కడ ప్రజలు వైద్య చికిత్సలకు ఇతర ప్రాంతాలకు వెళ్ళకుండా మంచి వైద్య సేవలు అందించాలన్నారు. కొడంగల్ ప్రాంతంలో 22 మంది డయాల్సిస్ పేషెంట్లకు సోమవారం నుంచి నిరంతరంగా నాణ్యమైన డయాల్సీస్ సేవలు అందించాలని ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ కారా ్యలయ నిర్మాణ పనులను పరిశీలించి నిర్లక్ష్యం చేయకుండా పనులను మే మాసాంతం నాటికి పూర్తి చేయాలన్నారు. అక్కడి నుంచి తహాశీల్దార్ కార్యాలయానికి చేరుకున్న కలెక్టర్ కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించారు. రికార్డు రూంలో ఇకార్డులు సరిగ్గా ఉన్నాయా లేదా అని సంభందిత సిబ్బందిని అడిగి తెలుసుకొని రికార్డులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అక్కడికి చేరుకున్న పలువురు ప్రజల నుంచి వివిధ సమస్యలపై విజ్ఞప్తులను కలెక్టర్ స్వీకరించారు. అయ్యే పనులు అవుతాయని కాని పనులు కావని స్పష్టంగా వారికి తెలియజేశారు. కలెక్టర్ వెంట మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి, వైస్‌చెర్మేన్ ఉషారాజేందర్, మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, తహాశీల్దార్ బుచ్చయ ్య, మున్సిపల్ డీఈ రంగనాథం, ఏఈ ఖాజాహుస్సేన్, సీహెచ్‌సీ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కేవిఎన్ మూర్తిలతో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరికి ఇబ్బంది లేకుండా జహంగీర్‌పీర్ మాస్టర్ ప్లాన్

**-జహంగీర్ పీర్ దర్గా మాస్టర్ ప్లాన్‌పై ఎమ్మెల్యే అధ్యక్షతన సమావేశం**
**-రంజాన్ మాసం తర్వాత అభివృద్ధి పనులకు శ్రీకారం**



జహంగీర్ పీర్ దర్గా మాస్టర్‌ప్లాన్‌పై సమావేశం

**కొత్తూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** రాష్ట్ర సీఎం కేసీఆర్ ఆశించిన విధంగా మాస్టర్ ప్లాన్ అభివృద్ధి పనులు నిరాటకంగా కొనసాగుతాయని ఇందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదని, దర్గాను నమ్ముకుని జీవనోపాధి పొందుతున్న చిన్న వ్యాపారస్తుల ఉపాధికి డోకా లేకుండా మాస్టర్‌ప్లాన్ ప్రణాళిక అమలు చేస్తామని తెలంగాణ వక్ఫ్ బోర్డ్ చైర్మెన్ మసీవుల్లా ఖాన్ స్పష్టం చేశారు. మంగళవారం కొత్తూర్ మండలంలోని హజరత్ జహంగీర్ పీర్ దర్గాలో స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అధ్యక్షతన అభివృద్ధి సమావేశం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి బోర్డు చైర్మెన్ మసీవుల్లా ఖాన్‌తో పాటు బోర్డు సీఈవో, షాద్‌నగర్ ఆర్డీవో రాజేశ్వరి ఇతర అధికారులు పెద్ద ఎత్తున్న హాజరయ్యారు. ఈసందర్భంగా దర్గాలోని వ్యాపారస్తులు, స్థానికుల అభిప్రాయాలను అధికారులు సేకరించారు. దర్గాలో మాస్టర్‌ప్లాన్ విషయంలో పేద ప్రజల జీవన భృతికి ఎలాంటి ఆటంకం కలిగించకుండా చూడాలని ఎమ్మెల్యేను వేడుకున్నారు. ఈసందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ....రంజాన్‌మాసం తర్వాత మాస్టర్ ప్లాన్ అమలవుతుందని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా నూతనంగా మసీద్, మహిళలకు, పురుషులకు వేరువేరుగా వజు ఖానాలు, ఖవాలి సెంటర్ సమావేశ మందిరం అదేవిధంగా ఇతరత్రా మౌలిక సదుపాయాలకు సంబంధించిన నిర్మాణాలతో పాటు అతిథులు కోసం ముందుగా గెస్ట్‌హౌస్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. అయితే దర్గాలో రోడ్డు విస్తరణ పనులతో పాటు వ్యాపారస్తుల ఉపాధి విషయంలో నష్టం జరగకుండా చూస్తామన్నారు. దర్గాకు చెందిన బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు రషీద్ అధికారుల దృష్టికి తీసుకువస్తూ.... చిన్న చిన్న వ్యాపారస్తులు స్థానికులు ఎందరో దర్గాపై ఆధారపడి జీవిస్తున్నారని రోడ్డు విస్తరణ వల్ల పేదల బ్రతుకులు రోడ్లపై పడతాయని, ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఇక్కడ రవాణ సదుపాయాలకు విఘాతం కలగకుండా దర్గా అవుటర్ రోడ్డు నుండి బైపాస్ రోడ్డు మార్గాన్ని ప్రత్యామ్నాయంగా నిర్మించాలని సూచించారు. అలా చేయడం వల్ల ఇతర వాహనాల వల్ల ఇబ్బంది ఉండదని దర్గాకు వచ్చిన వరాఉ మాత్రమే ఇందులో ఉంటారని పేర్కొన్నారు. దీనికి అనుగుణంగా ప్రభుత్వం ప్రణాళిక చేపడుతుందని, ఎవరి ఉపాధిని నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం చూస్తుందని అన్నారు. సీఎం కేసీఆర్ మాస్టర్ ప్లాన్ అయిన తర్వాత ఆయన చేతుల మీదుగా దర్గాలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభిస్తారని స్పష్టం చేశారు. దర్గా సర్వతాముఖాభివృద్ధిపై సీఎం కేసీఆర్ ఎంతో ఇష్టంగా ఉన్నారని ఆయన ఆదేశాలతోనే దర్గా మాస్టర్ ప్లాన్ అమలవుతుందన్నారు. మాస్టర్ ప్లాన్ కోసం కొంత భూసేకరణ ఇతరత్రా కార్యక్ర మాలు అధికారులు పర్యవేక్షిస్తారన్నారు.

ఈకార్యక్రమంలో ఫరూక్‌నగర్ ఎంపీపీ ఇద్రిస్, యాదగిరి, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక వ్యాపా రులు, ప్రజలు పెద్ద ఎత్తున్న హాజరయ్యారు.

## మైనార్టీ బాలికల వసతి గృహం సందర్శన



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** వికారాబాద్ పట్టణంలో శివారెడ్డి పేటలో గల మైనారిటీ బాలికల వసతి గృహాన్ని పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ,పౌర సరఫరాల సంస్థ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ భాస్కర్ రావు,డిజిఎం పిడిఎస్ అలివేలు మంగమ్మలు సందర్శించారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల సంస్థ చైర్మన్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ...పంటకు ఆర్‌ఓ వాటర్‌ను, మంచి రిఫండ్ ఆయిల్ వినియోగించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. హాస్టల్‌లో బియ్యం యొక్క నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్త పరిచారు. అనంతరం విద్యార్థినిలతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తపర్చిన్నారు. అంతే కాకుండా విద్యార్థినుల భవిష్యత్తుకు సంబంధించిన పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేశ్వరి ,పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ విమల, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సుధారాణి పౌరసరఫరాల శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన జిల్లా టిఎన్‌జిఓస్ నాయకులు

**..మార్చి 6న మహిళా దినోత్సవ వేడుకల నిర్వాహణ అనుమతి కోసం వినతిపత్రం**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ అమోయ్‌కుమార్‌ను కలిసిన జిల్లా టిఎన్‌జిఓస్ నాయకుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28, ప్రభాతవార్త** మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌ను కలెక్టరేట్‌లో జిల్లా టిఎన్‌జిఓస్ నాయకులు కలిసి మహిళా దినోత్సవాన్ని జరుపుకోవటానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను ఛాంబర్‌లో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగ జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు బి.రవిప్రకాశ్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో అన్ని శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు మార్చి 6వ తేదీన కలెక్టరేట్‌లో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించుకోవటానికి అనుమతి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌ను కలిసి కోరటం జరిగిందని అన్నారు. మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకోవటానికి మహిళా ఉద్యోగులకు సగం రోజు అనుమతి ఇవ్వాలని కోరామన్నారు. మహిళా సాధికారత, స్థిరత్వం నిజమైన స్ఫూర్తితో చిరస్మరణీయమైనదని, కలెక్టర్‌ను ఈ కార్యక్రమానికి ఆహ్వానించటం జరిగిందన్నారు. మహిళల ఉద్యోగుల్లో నైతికంగ ఆత్మగౌరవం, మహిళలకు విలువలను పెంచటానికి దోహదపడుతుందని జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు రవిప్రకాశ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జిఓస్ కేంద్ర కమిటీ సభ్యులు పి.ఈశ్వర్, జిల్లామహిళా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, జాయింట్ సెక్రటరీ రజిని, ఆఫీస్ సెక్రటరీ పద్మ, పబ్లిసిటి సెక్రటరీ కొండల్, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు జేమ్స్‌దాసు, మేడ్చల్ అధ్యక్షులు శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ అధ్యక్షురాలు, కార్యదర్శిలు నజీమా, జ్యోతి, మల్కాజ్‌గిరి కోశాధికారి అరుణ, మినిస్టీరియల్ ఫోరమ్ కార్యదర్శి అనిత, అన్నపూర్ణ, సహకార శాఖ ఫోరమ్ కార్యదర్శి నిర్మలకుమారి, హైమావతి, యాదమ్మ, పుష్ప, విజయ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

**వికారాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్డు పనులు మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం పల్లె ప్రగతి, మన ఊరు-మనబడి, జాతీయ ఉపాధి హామీ పనుల పురోగతిపై జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీవోలు, ఏపీఎంలు, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ ఉపాధి హామీ ప ఎల కింద గ్రామాల్లో ప్రజలకు అవసరమయ్యే పనులు చేపట్టాలని అన్నారు. రైతులకు ఉపయోగపడే విధంగా గ్రామాల్లో పంట పొలాలకు వెళ్లేందుకు, బండ్ల బాటల కు రోడ్లు వేసే విషయంలో దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. పెద్ద మొత్తంలో కూలీలు సమీకరించి లక్ష్యాలు నిర్దేశించి పనిచేయాలని కలెక్టర్ తెలి పారు. ప్రభుత్వం పెట్టే ఖర్చులు సద్వినియోగపరచాలని, అధికారులు పని చేసే విధానంలో మార్పులు రావాలని ఆయన తెలిపారు. మన ఊరు-మనబడి కింద చేపట్టిన పనులు మార్చి నెలఖరులోగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. మన ఊరు-మనబడి మొదటి విడతలో మంజూరై 30 లక్షల వ్యయంతో కూడిన పనులతో పాటు జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఎనులు సైతం పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. నిర్దేశం చిన సమయంలోపు పనులు పూర్తి చేయని పక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తప్పవు అన్నారు. అధికారులు నామమాత్రంగా పనిచేయకుండా బాధ్యతగా పనిచేస్తే లక్ష్యాలు అధిగమించవచ్చని అన్నారు. ఇప్పటికీ పనులు ప్రారం భించని పాఠశాలల్లో వచ్చే వారంలోపు పనులు మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు,ప్రతి గంట పనిచేస్తేనే లక్ష్యాన్ని చేరుకుంటామని ఆ దిశగా ఎంపీడీవోలు ముందుండి నడిపించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు చేయించినప్పుడే ప్రజలకు సేవ చేసినవారమవుతామని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ పనులు చేపట్టకుండా నిర్లక్ష్యం చేసే సర్పంచ్‌లకు ఇకమీదట ఎటువంటి ప ఎలు ఇవ్వబడవు అనే విషయాన్ని తెలియజేయాలని ఎంపీడీవో లకు సూచించారు. పల్లె ప్రగతి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. పల్లె ప్రగతిలో భాగంగా చేపడుతున్న పల్లె ప్రకృతి వనాలు, నర్సరీ, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డుల నిర్వహణలో అశ్రద్ధ వహించకూడదని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్‌ఓ అశోక్ కుమార్, జెడ్పి సీఈవో జానకిరెడ్డి, డీఆర్‌డీఓ కృష్ణన్, డిఇఓ రేణు కాదేవి తదితరులు లు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

# నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే ధ్యేయం : ఎమ్మెల్యే



అన్మాస్‌పల్లి గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**కడ్తాల్,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామని, గ్రామాలు, తండాల్లో అన్ని రకాల సదుపాయాలు, వసతులు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. మండల పరిధిలోని అన్మాస్‌పల్లి గ్రామంలో జడ్పీటిసి దశరథ్‌నాయక్‌తో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పం చ్ పోతుగంటి శంకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలు, తండాల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నా రని పేర్కొన్నారు. నియోజకవర్గంలో సిసి రోడ్ల నిర్మాణానికి ఎన్ఆర్ఈజిఎస్ నిధులు రూ. 13.89 కోట్లు మంజూరయ్యా యని, మార్చిలోగా నాణ్యతతో రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. 83 నూతన జిపిలకు పంచాయతీ భవనాల నిర్మాణానికి నిధులు విడుదల కావడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గానికి మొత్తం 37 పల్లె దవఖానాలు మంజూరు కాగా, మండలంలోని చరికొండ, రావిచెడ్, చల్లంపల్లి, ముద్విన్ గ్రామాల్లో నాలుగింటిని త్వరలో ప్రారంభిస్తామన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాంగా 108 పాఠశాలల్లో రూ. 69 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. పేద విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్యనందించడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ 1,011 గురుకులాలను ఏర్పాటు చేశారన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో ప్రతి గ్రామానికి సాగునీటిని అందిస్తామని పేర్కొన్నారు. నియోజక వర్గానికి 4 వేల డబుల్ బెడ్ రూంలు, 1500ల దళితబంధు యూనిట్లు మంజూరు అయ్యాయని వివరించారు. రైతుబంధు, ఉచిత కరెంట్, రైతు భీమా పథకాలతో అన్నదాతలు సంతోషంగా వ్యవసాయం చేసుకుంటున్నారని తెలిపారు. అన్మాస్‌పల్లి గ్రామానికి ఎన్ఆర్ఈజిఎస్ నిధులు రూ. కోటి మంజూరయ్యాయని గ్రామాన్ని అందరు కలిసి కట్టుగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. అనంతరం అన్మాస్‌పల్లి గ్రామానికి చెందిన పారిశ్రామి కవేత్త విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు.

గ్రామంలో గ్రామ పంచాయతీ భవనానిక స్థలాన్ని కేటాయిస్తే, రూ. కోటితో మోడల్ జిపి భవనాన్ని నిర్మిస్తానని ఆయన హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రైతుబంధు సమిత మండల అధ్యక్షుడు వీరయ్య, సర్పం చ్‌లు లక్ష్మినర్సి ంహారెడ్డి, సులోచన, ఎంపిటిసిలు గోపాల్, లచ్చిరాంనాయక్, ఉప సర్పంచ్ అనిల్ యాదవ్, ఏఎంసి, పిఎసిఎస్ డైరెక్టర్లు లాయక్ అలీ, సేవ్యానాయక్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్ యాదవ్, గ్రామాధ్యక్షుడు మహేష్ యాదవ్, నాయకులు రమేష్, శ్రీనునాయక్, జాన్యా నాయక్, దేవులా, సురేష్, ప్రశాంత్, శ్రీరాములు, సుధీర్‌రెడ్డి, రాజాగౌడ్, కేశవులు, జగన్, కృష్ణయ్య, నరెందర్‌రెడ్డి, పాం డు, రాజేందర్ యాదవ్, కోట్యా, కృష్ణ, పిఆర్ఏఈ పరమేశ్, పంచాయతీ కార్యదర్శి అశ్విని పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

**మృతిపై పలు అనుమానాలు**

**మేడ్చల్, ఫిబ్రవరి 28. ప్రభాతవార్త ః** అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వెల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలోని కరంట్ మినీ టవర్‌కు ఓ వ్యక్తి ఉరి వేసుకుని మృతి చెంది వేలాడుతున్న ఉన్న విషయాన్ని గమనించిన స్థానికులు మేడ్చల్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహన్ని కిందకు దింపి పరిశీలించారు. అతను నిజామాబాద్ జిల్లా, దుబ్బాక మండలం, రేకులపల్లె గ్రామానికి చెందిన పి అనిల్‌రెడ్డి (26)గా అతని వద్ద లభించిన ఆధారాల ప్రకారం గుర్తించారు. ఆత్మహత్య చేసుకున్నాడా లేక ఎవరైన హత్య చేసి ఉరి వేసి వేలాడదీశారా అనే కోనంలో పోలీసులు విచారిస్తున్నారు. అతని మృతిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.

# పాఠశాలలో సైన్స్ నమూనాల ప్రదర్శన



ఎదులాబాద్‌లో విజ్ఞానశాస్త్ర ప్రదర్శనను తిలకిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి



ఘట్‌కేసర్ జడ్పీహెచ్‌ఎస్‌లో విజ్ఞానశాస్త్ర ప్రదర్శనను తిలకిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి



నూతన్‌కల్ పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు

**ఘట్‌కేసర్ మండలంలో**

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** విద్యార్థులు తమలో దాగి ఉన్న సృజనాత్మకతను చాటేందుకు విజ్ఞానశాస్త్ర ప్రదర్శన దోహదపడుతుందని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ జిల్లా పరిషత్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన విజ్ఞానశాస్త్ర ప్రదర్శనను ఆయన తిలకించారు. నోబెల్ బహుమతి గ్రహీత సర్.సివి రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్న సందర్భంగా ఏర్పాటు చేసిన జాతీయ సైన్ దినోత్సవంలో విద్యార్థులు వివిధ అంశాలపై ప్రదర్శన చేశారు. పర్యావరణ, వాతావరణ కాలుష్యం, ట్రాఫిక్, సోలార్ శక్తి తదితర అంశాలపై విద్యార్థులు నమునాలు ఏర్పాటు చేసి వివరించారు. విద్యార్థులకు వకృత్వ, క్విజ్, స్కిట్, వ్యాసరచన తదితరులు పోటీలు నిర్వహించారు. ఎంపిపి సుదర్శన్‌రెడ్డి విచ్చేసి సైన్స్‌ఫెయిర్‌ను తిలకించి విద్యార్థులతో మాట్లాడారు. ఈసందర్భంగా టీచర్లను ఎంపిపి శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ ఆర్.బాలకిషన్, వైస్‌చైర్మన్ రేణుక, ప్రధానోపాధ్యాయురాలు పి.సరస్వతీ, టీచర్లు టి.వెంకటలక్ష్మి, కె.రేఖ, డి.గ్రేస్, పి.నవనీత, శ్రీదేవి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

**విజ్ఞానశాస్త్ర ప్రదర్శనను తిలకించిన ప్రజాప్రతినిధులు**

విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక అంశాలపై పట్టు సాధించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనను ఆమె తిలకించారు. జాతీయ సైన్స్‌దినోత్సవం సందర్భంగా రెండు పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకున్నది. ఈసందర్భంగా టీచర్లు విద్యార్థులకు సైన్స్ ప్రాముఖ్యతపై వివరించగా వివిధ అంశాలపై నమునాలను ప్రదర్శించారు. ఉపన్యాసాలు, సైన్స్ సినిమాలు, నేపథ్యాలు, చర్చలు, క్విజ్ తదితర పోటీలు నిర్వహించారు. అనంతరం వివిధ అంశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. సాంకేతిక విద్య, నైపుణ్యాల వృద్ధి, భవిష్యత్తులో సైన్స్ పరంగా సాధించాల్సిన ప్రగతి పరంగా విద్యార్థులను ప్రోత్సహించాలని ఆమె టీచర్లకు సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్, ప్రధానోపాధ్యాయులు కొమిరెడ్డి పాపిరెడ్డి, అనిత, మాజీ వార్డుసభ్యులు రహిముద్దిన్, ఉపాధ్యాయులు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

**మేడ్చల్ మండలంలో**

**మేడ్చల్, ఫిబ్రవరి 28. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని నూతన్‌కల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైన్స్ నమూనాలతో వైజ్ఞానికి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రహనాల ఏర్పాటు, కాలాల ఏర్పాటుతో పాటు కాంతి ప్రయాణం గురించి ప్రదర్శనలతో విద్యార్థులకు వివరించారు. అదే విదంగా శరీర అవయవాలు, సమతుల దర్పణాలు, ఆవటి కోణాల అమరికపై విద్యార్థులకు సంస్థ ప్రతినిధులు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కవితా జీవన్, పీఏసీఎస్ చైర్మన్ సురేష్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యురాలు రుక్సానా, ఉప సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, వార్డు సభ్యులు విజయ్, యూనిస్‌పాషా, రమాదేవి, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

**శామీర్‌పేట మండలంలో**

**శామీర్‌పేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్‌ఫెయిర్ ప్రదర్శన కార్యక్రమం జరిగింది. మంగళవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్‌ఫెయిర్ ప్రదర్శనను స్థానిక కౌన్సిలర్ బి.రాజుయాదవ్ పాల్గొని ప్రారంభించారు. సైన్స్‌డే సందర్భంగ సర్ సివి రామన్ చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం జరిగింది. దీనిలో స్థానిక కౌన్సిలర్ బి.రాజుయాదవ్, ప్రధానోపాధ్యాయులు, శామీర్‌పేట మండల ఎంఇఓ వసంతకుమారి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శన ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థుల మేథస్సును గుర్తించి వారిని ఉత్తమంగ తీర్చిదిద్దటానికి ఆగస్త్య ఫౌండేషన్ ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో గ్రహణాలు ఎలా ఏర్పడుతాయి., కాంతి ఏ విధంగ ప్రయాణిస్తుంది, శరీరంలోని వివిధ అవయవాల గురించి, మరెన్నో సైన్స్ నమూనాలను పాఠశాల ఉపాధ్యాయులు, ప్రతినిధులు విద్యార్థులకు వివరించారు. రెండు రోజుల పాటు ఈ ప్రదర్శనను నిర్వహించటం జరుగుతుందన్నారు. సైన్స్‌ఫెయిర్ ప్రదర్శన ద్వారా ప్రయోగాలు, నమూనాలు చేయటం పట్ల సైన్స్ పట్ల మరింత అవగాహన మెరుగుపడుతుందని విద్యార్థులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఆగస్త్య ఫౌండేషన్ ప్రతినిధి శివలింగం, పాఠశాల ఉపాద్యాయులు వెంకటేశం, మేరీ, తిరుమలేశ్, నాగశారద, అన్నపూర్ణ, అమీనా, రజినీ, శ్రీదేవి, శైలజ, వరలక్ష్మి, శ్వేతి, పలువురు, విద్యార్థులు పాల్గొన్నారు.



తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్‌ఫెయిర్ ప్రదర్శన, పాల్గొన్న కౌన్సిలర్ బి.రాజుయాదవ్, ఎంఇఓ వసంతకుమారి, తదితరులు



శామీర్‌పేటలో సైన్స్‌డే సందర్భంగ సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నాయకులు,సన్మానం చేసిన దృశ్యం

**..శామీర్‌పేటలో..**

శామీర్‌పేటలో సైన్స్‌డే సందర్భంగ సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆ తరువాత కెసిఆర్ సేవాదళం నాయకులు టీచర్ నర్సింహ్మారెడ్డిని సన్మానించి సత్కరించారు. శామీర్‌పేటలో కెసిఆర్ సేవాదళం కార్యదర్శి,బిఆర్‌ఎస్ నాయకులు ఎండి అఫ్జల్‌ఖాన్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ విద్యా రంగంలో మంచి ప్రతిభను చాటాలని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు.సర్ సివి రామన్ జీవితాన్ని ఆదర్శంగ తీసుకోవాలని అఫ్జల్‌ఖాన్ సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల అధ్యక్షులు ఎండి నిసార్ అహ్మద్‌ఖాన్, జిల్లా కార్యదర్శులు బి.శశికాంత్ యాదవ్, పి.నర్సింహ్మారెడ్డి, ఎంఎ రహీం, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన సహకార సంఘం డైరక్టర్



సొసైటీ డైరక్టర్ మహేందర్‌ను సన్మానిస్తున్న మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం డైరక్టర్‌గా ఎన్నికైన వర్త్య మహేందర్‌నాయక్ మంగళవారం రాష్ట్రకార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని కలిశారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ అనుబంధ గ్రామం ఫకీర్‌టెక్యాకు చెందిన మహేందర్ ఇటీవల సొసైటీ డైరక్టర్‌గా ఎన్నిక అయ్యారు. ఈసందర్భంగా ఆయన మండల బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులతో కలిసి మంత్రి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రికి పుష్పగుచ్ఛం అందజేయగా మంత్రి మహేందర్‌ను శాలువా సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల బిఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షులు నాగులపల్లి రమేష్, ప్రధానకార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, కాచవానిసింగారం సర్పంచ్ కొంతం వెంకట్‌రెడ్డి, మండలపార్టీ ఎస్‌టీ సెల్ అధ్యక్షులు-వార్డుసభ్యులు వర్త్య పవన్‌నాయక్, కాచవానిసింగారం బిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బందికి ప్రభుత్వం వెంటనే జీతాలు చెల్లించాలి



అవుశాపూర్‌లో మూడు నెలలుగా జీతాలు లేకపోవడంతో చేపట్టిన ధర్నాలో పాల్గొని మద్దతు తెలిపిన మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కె. వెంకట్ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**

గత మూడు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పంచాయతీ పారిశుద్ధ సిబ్బందికి ప్రభుత్వం వెంటనే జీతాలు చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కంచర్ల వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని అవుశాపూర్ గ్రామంలో జీతాలు అందక పంచాయతీ సిబ్బంది విధులను బహిష్కరించి రెండో రోజు మంగళవారం చేపట్టిన ధర్నాకు కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. పంచాయతీ సిబ్బంది చేపట్టిన ధర్నా కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో ప్రభుత్వ ఉద్యోగులకు సక్రమంగా జీతాలు ఇచ్చేస్థితి లేదని అన్నారు. పంచాయతీ సిబ్బందికి ఇవ్వాల్సిన జీతాలు సైతం ప్రభుత్వం ఫ్రీజ్ చేసి ఇతర వ్యాపకాలకు మళ్లించడం సరికాదని అన్నారు. నెల జీతంపై ఆధారపడే పంచాయతీ సిబ్బందికి మూడు నెలల పాటు జీతాలు ఇవ్వకుంటే ఎలా జీవనం గడుపుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ పాలనలో ధనిక రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మారిందని అన్నారు. పంచాయతీ సిబ్బందికి సంఘీభావం తెలిపిన వారిలో మాజీ ఎంపీటీసీ కడారి రమేష్, కాంగ్రెస్ మైనారిటీ సెల్ గ్రామ అధ్యక్షుడు సల్మాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## 3న ఘట్‌కేసర్ మండల సర్వసభ్య సమావేశం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** మార్చి 3న ఘట్‌కేసర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ వై.అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశపుహాలులో ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన మండల సభ జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఆయా శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని ఆమె కోరారు.

## విద్యార్థుల ప్రదర్శనలతో ఆకట్టుకున్న విజ్ఞాన దినోత్సవం

బషీరాబాద్,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా బషీరాబాద్ మండల పరిధిలోని ఇందార్చెడ్ గ్రామ పాఠశాలలో విద్యార్థులు సైన్స్ పరికరాలను స్వతహగా ఏర్పాటు చేసి వారి నైపుణ్యాలను ప్రదర్శించడంతో ఉపాధ్యాయులు మెచ్చుకున్నారు.

## నాణ్యత ప్రమాణాలపై ఆరా ఏది...?

**- న్యూస్ రాయండి : పిఆర్ ఏఈ**

**బషీరాబాద్,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:** యన్ఆర్ఈజిఎస్ నిధులతో బషీరాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా సిసి రోడ్ల నాణ్యత ప్రమాణాలపై ఆరా తీయాల్సిన అధికారులు చుట్టం ఓలే వచ్చి పోవటంపై పిఏసిఎస్ డైరక్టర్ జి.నర్సిరెడ్డి తప్పుబట్టారు. నిర్ణీత ప్రమాణాలపై ఆరా తీయాల్సిన అధికారులు అవేవి పట్టించుకోకుండా పంచాయతీ కార్యాలయాల్లో కూర్చొని జేబులు నింపుకునే ప్రయత్నంలో పడ్డారని అన్నారు.ఈ విషయంపై ఏఈ ని వివరాణ కోరగా న్యూస్ రాయండి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు.దీనిపై ఉన్నత అధికారులు ఏ విధంగా స్పందిస్తారో చూడాలి.

## తన భర్త కావాలని భార్య ధర్నా



**చౌడపూర్ ఫిబ్రవరి28,ప్రభాతవార్త :**

ఏడాది పాటుగా తనకు దూరమై,ఇప్పుడు వేరే అమ్మాయితో పెళ్లి చేసుకోవడానికి సిద్ధపడుతున్నాడని,తన భర్త తనకు కావాలని మండల కేంద్రం ప్రధాన చౌరస్తాలో అనుశ్రీ అనే మహిళ భైఠాయించింది.వివరాల్లోకి వెళ్తే అదే గ్రామానికి చెందిన సంపత్ కుమార్ అనే వ్యక్తితో ఐదు సంవత్సరాల క్రితం పెళ్లి చేసుకున్నామని ,ఏడాది కాలంగా తనకు దూరంగా ఉంటూ,కట్నం ఎక్కువ తేవాలని వేధిస్తున్నారని తనకు న్యాయం చేయాలని పలు సంఘాలతో ధరాన్నకు దిగింది. పలువురు నాయకులు,మహిళా సంఘాలు,గ్రామస్తులు,మహిళకు న్యాయం చేయాలంటూ మద్దతు తెలిపారు.ఆత్మహత్యాతయత్నానికి ప్రయత్నించగా పోలీసులు తిరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మహిళ ఆరోగ్యం నిలకడగానే ఉందని పోలీసులు తెలిపారు.

**PUBLIC NOTICE**

As per the instructions of My client **Ambati Karuna Sagar,** S/o. Chenna Kistaiah. My client purchased Open Plot No. B-5 Covered under Sy.Nos. 497 & 499 admeasuring 303.33 Sq.yds situated at Laxmipuram Colony, Kapra, under GHMC Kapra Circle, Kapra Mandal, Telangana State, from Koyyada Rani @ Lavanya, W/o. Shaam Rao by virtue of Sale Deed No.1734/2020, she purchased the same from P.Andrew Raj, S/o. N.J.Paul by virtue of Sale Deed No. 4295/1999, he purchased the same by virtue of Sale Deed No. 1035/1976 dated 09-08-1976, executed by Laxmipuram Co-Operative Housing Society Ltd., in favor of P. Andrew Raj was lost, my client intended to avail Loan facilities form Telangana Grameena Bank, Nagaram Branch, Keesara Mandal, M.M.Dist., through Mortgaging the said property. Any person having any right, Claim or interest in the said property may contact the under Signee with documentary evidence within 7 days from the date of publication of this notice after which no claims or objections will be entertained.

**MALLADI SURYA PRAKASH,**
Advocate,
H.No.6-257/A, Sunshine Colony,
Dammaiguda, Keesara Mandal,
Medchal Malkajgiri
District-500083.
**Cell: 9393355383**

**IN THE COURT OF VIII ADDL. DISTRICT & SESSIONS JUDGE, DISTRICT COURTS AT L.B. NAGAR**
**O.S.No. 18 of 2023**

**Between:**
Koneru Mrudula and Others
.... **Plaintiffs**
**And**
1. N. Sampath Kumar
2. The All Concerned
.... **Defendants**

To,
All Concerned
... **Defendant No.2**

Take notice that the above named Plaintiffs have filed above suit against defendants for Declaration to declare the plaintiffs herein are the absolute owners and possessors of the suit schedule properties being the legal heirs and successors of Late K. Kodanda Ramaiah S/o. K. Krishna Murthy who died on 19-05-2021 and the said properties are situated at 1) Sy.No's. 223 & 237 of Gaddiannaram Part, Saroornagar (M), R.R (D), 2) Sy. No. 27 of Pamidimukkala (V&M), Krishna(D), 3) Sy. No's. 389/7రు & 389/5ఓ of Gunadala, Vijayawada, 4) Sy.No. 240 of Eedupugallu(V), Kankipaadu(M), Vijayawada, 5) Sy. No. 709/4 Pamarru(V&M), Krishna(D), 6) Sy. No. 273/2రు of Pedamaddali (V), Pamarru(M), Krishna(D). The said case is posted on 16-03-2023 at 10:30 AM. If anybody having any objections in any manner may appear before the above said court on the said date and time mentioned above, failing which the matter will be decided as per law.

**// BY ORDER OF COURT //**
**V. KIRAN KUMAR**
Advocate
Flat No. 502, Lakshmi Venkat Villa,
Near Vegetable Market,
Nallakunta, Hyderabad.

### మజీద్‌పూర్ గ్రామ కంఠం భూమి కబ్జా..అక్రమ నిర్మాణాలు

## ..అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు : ఎంపిటిసి ఎస్.అశోక్‌రెడ్డి



మజీద్‌పూర్‌లో గ్రామకంఠం పరిధిలో భూమి కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేస్తున్న దృశ్యం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

మజీద్‌పూర్‌లోని గ్రామకంఠం భూమిని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని దీనిపై పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని మజీద్‌పూర్ గ్రామ ఎంపిటిసి సభ్యుడు ఎస్.అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని మజీద్‌పూర్‌లో ఆయన మాట్లాడుతూ మజీద్‌పూర్ నర్సరీ సమీపంలో గ్రామకంఠంకు చెందిన భూమిలో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కబ్జా చేసి అక్రమంగ నిర్మాణాలు చేపడుతున్నారని వెంటనే సంబంధిత పంచాయతీ కార్యదర్శి, మండల పంచాయతీ అధికారిణి, ఎంపిడిఓలు స్పందించి విచారణ జరిపి గ్రామ కంఠం భూమిని కాపాడాలని ఎంపిటిసి అశోక్‌రెడ్డి స్పష్టం చేశారు. గ్రామ ప్రజలు పలువురు, తాను కూడ ఫిర్యాదు చేసినా పంచాయతీ వారి నుంచి స్పందన లేదన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించాలని గ్రామకంఠం భూమి కబ్జా కాకుండ కాపాడాలని ఎంపిటిసి అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకుంటే మాత్రం జిల్లా అధికారులకు, కలెక్టర్‌కు ఫిర్యాదు చేయటం జరుగుతుందని ఎంపిటిసి అశోక్‌రెడ్డి స్పష్టం చేశారు.

## చదువుల తల్లి మీనాక్షికి రూ.45 వేలు ఆర్థిక సహాయం

**పెద్దేముల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**

పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామానికి చెందిన సంగని లాలప్ప ఆకస్మిక మరణంతో కూతురు సంగని మీనాక్షిపై కుటుంబభారం పడింది. ఇంటర్‌లో మంచి మార్కులు సాధించిన చదువుల తల్లి మీనాక్షికి చదువుపై ఆసక్తి ఉన్న, తండ్రి మరణంతో చదువును ఆపేసి పొలంలో పంటకు మందు పిచికారి చేస్తున్న దృశ్యాన్ని చూసి గ్రామస్థులు కన్నీరు మున్నీరయ్యారు. తండ్రి ఉన్నన్ని రోజులు పిల్లల్ని కంటికి రెప్పలా కాపాడిన ఆయన మరణంతో ఈ దుస్థితి వచ్చిందని గ్రామస్థులు భాధపడ్డారు. లాలప్ప పేరుపై ఎటువంటి భూమి లేకపోవడంతో రైతుభీమా కూడా రాలేదు. ఈ విషయం తెలుసుకున్న చెవేళ్ళ యంపి రంజిత్‌రెడ్డి తక్షణమే స్పందించి మీనాక్షి చదువులకయ్యే ఖర్చులన్నీ భరిస్తానని హామి ఇచ్చారు. మంగళవారం హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో యంపిటిసిల ఫోరం రాష్ట్ర ఉపాధ్యాక్షులు వెంకటేష్‌చారీతో కలిసి మీనాక్షి కుటుంబ సభ్యులకు రూ.45 వేలు ఆర్థిక సహాయం అందజేసారు. ఈ సందర్భంగా వెంకటేష్‌చారీ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసి వారిని ఆదుకోవడంలో యంపి రంజిత్‌రెడ్డి ముందు వరుసలో ఉంటారని, అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## అటవీశాఖ ఆధ్వర్యంలో వనదర్శిని కార్యక్రమం

**..పాల్గొన్న కేశ్వాపూర్ హైస్కూల్ విద్యార్థులు**

**శామీర్‌పేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

అటవీశాఖ వారి ఆధ్వర్యంలో వనదర్శిని కార్యక్రమం జరిగింది. శామీర్‌పేట దుప్పుల పార్కులో మూడుచింతలపల్లి మండలంలోని కేశ్వాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో వనదర్శిని కార్యక్రమం జరిగింది. శామీర్‌పేట అన్యదా ఫౌండేషన్ ప్రతినిధులు ప్రసాద్, నస్రీన్ పర్యవేక్షణలో అటవీశాఖ శామీర్‌పేట రేంజ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగ వారు పేర్కొంటూ 50మంది విద్యార్థులకు అటవీ గురించి, జంతువుల గురించి వివరించారు. విద్యార్థులకు నేచర్‌వాక్, ప్లాంట్ ఐడింటిఫికేషన్, బర్డ్స్ ఐడింటిఫికేషన్, వేబోఫ్ లైఫ్ గేమ్, క్విజ్, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విజయభాస్కర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నాగేశ్వర్‌రావు, కేశ్వాపూర్ హైస్కూల్ హెచ్‌ఎం. ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



.శామీర్‌పేట దుప్పులపార్కులో విద్యార్థులతో వనదర్శిని కార్యక్రమం జరిగిన దృశ్యం

## డిపో మేనేజర్‌ను కలిసిన సర్పంచ్



డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**తలకొండపల్లి ఫిబ్రవరి28,ప్రభాతవార్త :** బస్సు సౌకర్యం లేక గ్రామస్థులు,విద్యార్థులు పలవురు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి మంగళవారం మహేశ్వరం డిపో మేనేజర్ మోహన్ రెడ్డిని కలిసి సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా రాంపూర్,జంగారెడ్డిపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని డిపో మేనేజర్ మోహన్ రెడ్డికి శ్యాంసుందర్ రెడ్డి,జంగారెడ్డిలు వినతి పత్రం అందజేశారు.

## తూంకుంటలో ప్రమాదకరంగా మారిన ప్రహరీ గోడ



తూంకుంట-దేవరయాంజాల్ వెళ్లె రోడ్డులో రోడ్డు పక్కనే ప్రహరీగోడ ఉండటం వల్ల వాహనాల,విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందిగ మారిన దృశ్యం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

తూంకుంట నుంచి దేవరయాంజాల్ వెళ్లే (తూంకుంట) రోడ్డుకు పక్కనే ప్రహరీగోడ ఉండటం వల్ల ప్రమాదాన్ని పొంచి ఉందని వాహనాల రాకపోకలకు, విద్యార్థులకు ప్రమాదకరంగ మారిందని స్థానికులు పలువురు పేర్కొంటున్నారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో తూంకుంట నుంచి దేవరయాంజాల్ వెళ్లె రోడ్డులో (తూంకుంట వద్ద) పక్కనే ప్రహరీగోడ ఉండటం వల్ల విద్యార్థులకు, వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగ మారిందని పలువురు వాపోతున్నారు. ప్రహరీగోడ పక్క నుంచే స్కూల్ బస్సులు, ఇతర రోడ్డున వెళ్లె వాహనాలతో రోడ్డుకు పక్కనే ప్రహరీగోడ ఉండి ప్రమాదకరంగ, ఇబ్బందికరంగ ఉందని వాహనాలు కూడ వచ్చినా కనిపించని పరిస్థితి ఉందని వెంటనే సంబంధిత మున్సిపల్, ఆర్అండ్‌బి అధికారులు స్పందించి ప్రహరీగోడను లోపలకు నిర్మించుకునేలా ఉన్న దాన్ని తీసివేసే విధంగ తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు పలువురు కోరుతున్నారు. రోడ్డుకు పక్కనే ప్రహరీగోడ, లోపలి నుంచి వచ్చె వాహనాలకు, విద్యార్థులకు మెయిన్ రోడ్డు నుంచి వాహనాలు కనిపించకుండ ఉండి ప్రమాదకరంగ ఉందని, గతంలో ప్రహరీగోడ కూడ ప్రమాదంతో దెబ్బతిన్నట్లు, ప్రహరీగోడను లోపలికి జరిపి నిర్మించుకునేలా తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఆర్అండ్‌బి రోడ్డు వెడల్పునకు నిబంధనలు ఉన్నా ప్రహరీగోడ బయటకు రోడ్డు పక్కకు ఉండి ప్రమాదకరంగ మారిందని వెంటనే సంబంధిత మున్సిపల్, ఆర్అండ్‌బి అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### 12న నిర్వహించే ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేయండి

**చేవెళ్ళ,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** ఈ నెల 12న నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మద్యాహ్నం 1 గంటలకు తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మగౌరవ సదస్సను నిర్వహిస్తున్నామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి యాలాల మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఉద్యమకారులు ప్రతి ఒక్కరు ఈ సదస్సను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### టీఎస్‌సీపీఎస్‌యూ క్యాలండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

**వికారాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ కంట్రీబూటరీ పర్సన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ క్యాలండర్‌ను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌యూ నాయకులు పవన్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య నిధులైన పది లక్షల రూపాయలతో కమ్మెట గ్రామంలో నిర్మించే సిసి రోడ్డు పనులకు శంఖుస్థాపన చేసిన సర్పంచ్ తులసిరాజు,ఉప సర్పంచ్ క్రిష్ణాగౌడ్, మాజీ సర్పంచ్ హన్మంత్‌రెడ్డి గ్రామస్తులు (చేవెళ్ళ - ప్రభాతవార్త)

## మునీరాబాద్ గ్రామాన్ని సందర్శించిన మధ్యప్రదేశ్ రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరమ్ సభ్యులు



మేడ్చల్ మండలంలోని మునీరాబాద్ గ్రామాన్ని సందర్శించిన మధ్యప్రదేశ్ రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరమ్ సభ్యులు

**మేడ్చల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ః**

తెలంగాణ రాష్ట్రంలో మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి అందించే తాగు నీటి వ్యవస్థ అద్భుతంగా ఉందని మధ్యప్రదేశ్ రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరమ్ సభ్యులు కొనియాడారు. జలమిషన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మేడ్చల్ మండలంలోని మునీరాబాద్ గ్రామాన్ని మధ్యప్రదేశ్‌లోని చట్టార్పూర్, పన్నా, నివారి జిల్లాలకు చెందిన సర్పంచ్‌లు, అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి గోదావరి నుండి అందిస్తున్న శుద్ధ నీటి సరఫరా విషయంతో పాటు ఎంత పరిమానంలో సరఫరా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ ట్యాంకులను సందర్శించి క్లోరినేషన్ పద్ధతిని పరిశీలించారు. అదే విదంగా గ్రామ పంచాయతీ ఆధాయ వ్యవ వివరాలు, సిబ్బంది నియామకం, జీతాల చెల్లింపు తదితర వాటిని సర్పంచ్ చిట్టిమిల్ల గణేష్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని పాఠశాల, అంగన్‌వాడి కేంద్రాలను సందర్శించి మధ్యాహ్నభోజన అమలు, ఫౌష్టికాహర సరఫరాను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఈఈ గిరిధర్, మేడ్చల్ డీఈఈ మహేందర్, ఏఈ శామ్యూల్, ఏఈఈ వసుధ, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, అశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు క్రీడాపరికరాల అందజేత



చౌదరిగూడలో విద్యార్థులకు క్రీడాపరికరాలను అందజేస్తున్న భద్రుకా కళాశాల ప్రిన్సిపల్ మోహన్‌కుమార్ తదితరులు

**ఘటకేసర్, ఫి బ్రవరి 28, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ మండల ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం భద్రుకా కళాశాల ఆధ్వర్యంలో క్రీడాపరికరాలను పంపిణీ చేశారు. జాతీయ సైన్స్‌దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ కాచిగూడలోని భద్రుకా కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ద్వారా పాఠశాల విద్యార్థులకు క్రీడా పరికరాలను అందజేశారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు సాంబమూర్తి,భద్రుకా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.మోహన్‌కుమార్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వెంకటయ్య, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారులు శాస్త్రి, కె.మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి గీతామందిర్‌లో అక్యుప్రెషర్ శిబిరం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్‌లోని గీతామందిర్‌లో ఈనెల 2 నుంచి 6 వరకు అక్యుప్రెషర్, మాగ్నటిక్, వైబ్రేషన్ చికిత్స శిబిరం నిర్వహించనున్నట్లు శ్రీభగవద్గీతా భక్త సమాజం ఒక ప్రకటనలో తెలిపింది. బాలాజీనగర్ గీతామందిర్ ఆవరణలో జరిగే శిబిరంలో నామమాత్రంగా రూ.100 ఫీజుతో ఐదు రోజుల పాటు చికిత్స అందిస్తారని తెలిపారు. మెడనొప్పి, తలనొప్పి, కీళ్లనొప్పులు, కళ్లు, రక్తపోటు, మధుమేహం, అసిడిటి, నడుమునొప్పి, అస్తమా, నిద్రలేమి, థైరాయిడ్ తదితర 100కు పైగా సమస్యలకు వైద్యులు డికె.వైష్ణవ్, సిబ్బంది అక్యుప్రెషర్ ద్వారా చికిత్స అందిస్తారని పేర్కొన్నారు. రామ్‌మనోహర్‌లోహియా ఆరోగ్య జీవనసంస్థ సౌజన్యంతో ఇక్కడ శిబిరం ఏర్పాటు చేశామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా...

-ఊపిరి ఉన్నంత వరకు ప్రజల కోసమే పనిచేస్తా

-చేవెళ్ల జడ్పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి వెల్లడి



చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ కాలనీలోని వినాయక మండప పునర్నిర్మాణ పనును ప్రారంభించిన చేవెళ్ల జడ్పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి

**చేవెళ్ళ,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

ప్రజలకు సేవలు చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానని, ఉపిరి ఉన్నంత వరకు ప్రజల కోసమే పనిచేస్తానని చేవెళ్ల జడ్పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి వెల్లడించారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ కాలనీలోని వినాయక మండప పునర్నిర్మాణ పనును ప్రారంబించారు. వినాయక మండపం పనులను చేపించాలని కాలనీ వాసులు విన్నవించగా ఇందుకు స్పందించిన చేవెళ్ల జడ్పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి స్పందించి స్వంత నిధులతో మండపం రిపేరు పనులను చేపించేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా చేవెళ్ల జడ్పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు తాను నిరంతరం అందుబాటులో ఉంటామన్నారు. ప్రజలకు సేవలు చేసేందుకు మాత్రమే రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజల సహాయ సహకారాలు అందించాలన్నారు.చేవెళ్ల గ్రామ ప్రజలు తనకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ నత్తి క్రిష్ణారెడ్డి,నాయకులు దండు సత్తి, మర్పిల్లి సాయికిరణ్ రెడ్డి,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తలారి యాదయ్య, బూరాన్ సత్యానందం, మద్దెల శ్రీనివాస్, యాదయ్య, కరుణాకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**చేవెళ్ళ,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో మృతి చేందిన మృతుల కుటుంబాలకు చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య పది వేయిల రూపాయల అర్థిక సహాయంను చేవెళ్ళ ఏమ్మెల్యే కాలే యాదయ్య అందజేశారు. ధారుర్ మండలం గురుదోట్ల తండాకు చేందిన శివశంకర్,గణేష్‌లు మంగళవారం చేవెళ్ల మండలం అలూరు గెట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చేందారు. విషలయం తెలుసుకున్న చేవెళ్ళ ఏమ్మెల్యే కాలే యాదయ్య చేవెళ్ల ప్రభుత్వ అసుపత్రిలోని పోస్టు మార్టం గడిలోని మృతదేహలను పరిశీలించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి పది వేయిల అర్ధిక సహాయంను అందజేశారు. పోస్టు మార్టంను వెంటనే చేయాలని సంబందిత అధికారులను చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య అదేశించారు.

## ఆస్తులు కెసిఆర్ కుటుంబానికి...అప్పులు తెలంగాణ ప్రజలకు

**బిజెపి మండల అధ్యక్షుడు బోయ కురుమయ్య**



సమావేశంలో మాట్లాడుతున్న కురుమయ్య

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 28,(ప్రభాతవార్త):**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత కేసీఆర్ కుటుంబానికి ఆస్తులు విపరీతంగ పెరిగిపోయాయని, ప్రజలు మాత్రం అప్పుల ఊబిలో కురుకుపోతున్నారని బిజెపి మండల అధ్యక్షుడు బోయ కురుమయ్య అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పద్మారం, ఫీర్జాపూర్ గ్రామాల్లో ప్రజా గోస బిజెపి బరోసా శక్తి కేంద్రం స్ట్రిట్ కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే మన ఉద్యోగాలు మనకు వస్తాయని ఎన్నో కళలుగన్న యువతకు కేసీఆర్ మొండి చెయ్యి చూపుతున్నారని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు అయితే నీళ్ళు, నిధులు, నియామకాలు వస్తాయని గొప్పలు చెప్పి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రాంగాల్లో విఫలమైందని అన్నారు. ప్రజలకు కళ్లబొల్లు మాటలు చెప్పి గద్దెనెక్కిన కేసీఆర్‌కు వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ది చెబుతారని అన్నారు. రాబోయే రోజుల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మారుతి, సంగమేష్, అంజియాదవ్, తిరుపతి, రాము, మల్లేష్. యాదయ్య, శ్రీను. రాజు, గోపాల్, రాజకుమార్, బందయ్య తదితరులు పాల్గొన్నారు.

## హాత్ సే హాత్ జోడో యాత్ర విజయవంతం చేయండి



**తలకొండపల్లి ఫిబ్రవరి28,ప్రభాతవార్త :**

హాత్ సే హాత్ జోడోయాత్రను విజయవంతం చేయాలని పలువురు కాంగ్రెస్ నాయకులు కోరారు.మంగళవారం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...మార్చి 2వ తేదిన తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో ఉదయం ఎనిమిది గంటలకు ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమం నిర్వహించనున్నారని కావున మండల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,పెద్ద ఎత్తున్న హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదరిశ అంజయ్య గుప్తా,సీనియర్ కాంగ్రెస్ నాయకులు దోకూరు ప్రభాకర్ రెడ్డి,డిగ్రీ కృష్ణ,అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్‌చార్జీ అజీమ్ ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి,మండల మైనార్టీ అధ్యక్షుడు అరిఫ్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు తిరుపతి ,ప్రవీణ్,అభిషేక్,రాహుల్,మురళీ వినోద్,పాల్గొన్నారు.

## సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డిని కలిసిన చంద్రధన గ్రామస్థులు

**తలకొండపల్లి ఫిబ్రవరి28,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామ అభివృద్ధి,శివాలయ అభివృద్ధి కోసం మంగళవారం చంద్రధన గ్రామస్థులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డిని కలిసి సమస్యలు వివరించారు.ఆయనను కలిసిన వారిలో హనుమాన్ దేవాలయం చైర్మన్ వెంకట్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి మురలీధర్ రెడ్డి,శంకర్ రెడ్డి,దామోదర్ రెడ్డి,అంజన్ రెడ్డి,సాయిబాబా, రమేష్,నరసింహ గౌడ్,అయ్యప్ప ఉన్నారు.అదే విధంగా మార్చి 6తేదిన జరిగే శివాలయ అభిషేక పూజల్లో సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి పాల్గొననున్నారు.

## శ్రీనును పరామర్శించిన చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి

**తలకొండపల్లి ఫిబ్రవరి28,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని పడమటి తండా గ్రామపంచాయతీ గడ్డగుండ్ల తండాకు చెందిన అనపూస శ్రీను కిడ్నీ బాధతో ఎల్బీనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఆస్పత్రికి వెళ్లి శ్రీను పరామర్శించి మనోధైర్యం చెప్పారు.అనంతరం డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ తార్య నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెలు వేసిన ప్రతి ఒక్కరికి పట్టాలివ్వాలి

**-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు విన్నపం**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**



చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు వినతి పత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

**చేవెళ్ళ,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

గుడిసెలు వేసుకున్న ప్రతిఒక్కరికి పట్టాలివ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు. పేదలకు పట్టాలివ్వాలని మంగళవారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏమ్మెల్యే కాలే యాదయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ ఇళ్ల స్థలాల కోసం గత 15 రోజులగా ప్రజలు పోరాటం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం నిరుపేదలను పట్టించుకోవడం లేదన్నారు. ప్రజల కోసం ప్రభుత్వం ఉందంటూ ప్రకటనలు చేస్తున్న నాయకులు పేద ప్రజలు పట్టాల కోసం దర్నాలు చేస్తున్న స్పందించడంలేదన్నారు.ఇళ్ల పట్టాల కోసం రోడ్డుఎక్కిన ప్రజలను పాలకులు పట్టించుకోకపోవడం విడ్డురంగా ఉందన్నారు.పేదలకు పట్టాలను ఇచ్చేవరకు పోరాటం కోనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, సిపిఐ జిల్లా కార్యదర్శి రామస్వామి, ఎం.ప్రభులింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దల జంగయ్య, అద్యక్షుడు అంజయ్య, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల కార్యదర్శి సత్తిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు శౌరీలు, మండల మహిళ సమాఖ్య అద్యక్షురాలు మంజుల, మాధవి, విజయమ్మ, మల్లేష్, శివ, శివయ్య పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



జాతీయ సైన్స్ దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



సైన్స్ ప్రదర్శనలో విద్యార్థులు తయారు చేసిన మ్యాప్

**శంకర్‌పలి మున్సిపల్‌లో**

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని నారాయణ స్కూల్‌లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వైజ్ఞానిక ప్రదర్శనను ఏజీఎం వల్లి కుమార్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.... వైజ్ఞానిక ప్రదర్శనలు శృజనాత్మాకతను పెంచుతాయన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ దివ్య, వైస్ ప్రిన్సిపాల్ సనోవర్, డీన్ శ్రీకాంత్, కోఆర్డినేటర్ కనక రాజు, వనిత, రాధిక, భాగ్యలక్ష్మి, ఏవో రాజేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

**కొందుర్గు మండలంలో**

**కొందుర్గు, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త) :** జాతీయ సైన్స్‌డేను మండల కేంద్రంలోని న్యూ గీతాంజలి, ఆక్స్ ఫర్డ్ ఉన్నత పాఠశాలల ఆవరణలో విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా తయారు చేసిన పరికరాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారు తయారు చేసిన పరికరాల గూర్చి ఆక్కడికి వచ్చిన గ్రామ పెద్దలకు, తల్లిదండ్రులకు యువకులకు క్లుప్తంగా వివరించటముతో విద్యార్థులను పలువురు అభినందించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్‌రాజ్, జోసఫ్‌లు సైన్స్ శాస్త్రవేత్త డాక్టర్ సీవీ రామన్ సైన్స్ పరంగా దేశానికి అందించిన సేవలను విద్యార్థులకు వివరించారు.

**సంస్కృతిక కార్యక్రాలు ఆకట్టుకున్నాయి. :** ఆక్స్‌ఫర్డ్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ దినోత్సవం సందర్భంగా మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన వేదికపై విద్యార్థినిలు, విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలను తిలకించిన గ్రామస్థులను, తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా బృందం తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఇండ్లపై నిర్లక్ష్యం తగదు : ఎం.డి.ఇబ్రహీం

**- డబుల్ బేడ్‌రూం ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన వైఎస్సార్‌టీపీ పార్టీ నాయకులు**



దూసకల్ శివారులోని డబుల్‌బేడ్‌రూం ఇండ్లను పరిశీలిస్తున్న ఎం.డి.ఇబ్రహీం, తదితరులు

**షాద్‌నగర్, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తామన్న డబుల్ బేడ్ రూం ఇండ్లపై ఇంత నిర్లక్ష్యం తగదని, నాసిరకంగా నిర్మిస్తూ వారి ప్రణాలతో చలగాటం ఆడటం మంచిది కాదని వైఎస్సార్ టీపీ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని దూసకల్ గ్రామ శివారులో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలను వైఎస్సార్ టీపీ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం ఆ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు అందించే డబుల్ బేడ్ రూం ఇండ్లను పూర్తిగా నాసిరకంగా నిర్మిస్తుందని, నిర్మాణ సమయంలోనే ఇండ్లకు పగుళ్ల ఏర్పాడుతున్నాయని ఆయన మండి పడ్డారు. ముఖ్యంగా షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని దూసకల్ గ్రామ శివారులో నిర్మిస్తున్న ఇండ్లు పూర్తిగా గుంతల్లో నిర్మిస్తున్నారని, వర్షాలు అధికంగా పడితే గ్రౌండ్ ఫ్లోర్ వరకు నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతారని అన్నారు. ఒక పక్క నిర్మాణాలు చేపడుతుంటే మరో పక్క పగుళ్ల వస్తున్నాయి. ఇలాంటి ఇండ్లు శ్రేయస్కరం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. నాసిరకం ఇండ్ల వల్ల ప్రజల ప్రాణాలకే ముప్పు ఏర్పాడుతుందని ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఇండ్ల కాంట్రాక్టర్ పనులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పేదోళ్ల జీవితాలతో చలగాటం ఆడటం మంచిది కాదన్నారు. ఇండ్ల నిర్మాణం నాణ్యతతో నిర్మించకపోతే రాబోయే రోజుల్లో వైఎస్సార్‌టీపీ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టీపీ పార్టీ నాయకులు నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణ బిడ్డకు సంబంధించిన చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలి

**నాయిబ్రాహ్మణ యువశక్తి జిల్లా అధ్యక్షులు నర్సింహ నాయి**

మొయినాబాద్ ఫిబ్రవరి 28,ప్రభాతవార్త : భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన బింధు ప్రియా నాయి కి సంబందించిన నాయిబ్రాహ్మణ బిడ్డ నిజ జీవితంలో జరిగిన సంఘటనలతో సాచి అనే పేరుతో చిత్రాన్ని తెరకెక్కించి డైరెక్టర్ వివేక్ గౌడ్‌ను ఆశీర్వదించాలని కోరారు, మంగళవారం మొయినాబాద్ మండల కేంద్రంలో సాయంకాలం రంగారెడ్డి యువశక్తి జిల్లా అధ్యక్షులు నర్సింహా నాయి ఆధ్యక్షతన చిత్ర బృందం మరియు నాయి బ్రాహ్మణ జిల్లా కమిటి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేసి చిత్రం యొక్క వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నర్సింహా నాయి మాట్లాడుతూ సాచి అనే చిత్రం నాయి బ్రాహ్మనుల బిడ్డ యొక్క యదార్ధ సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించడం ఎంతో సంతోషంగా ఉందని రాష్ట్ర వ్యాప్తంగా ఈ సినిమాను నాయిబ్రాహ్మణులతో పాటు ప్రతి ఒక్కరు చిత్రయూనిట్‌ను ఆశీర్వధించాలని, నాయిబ్రాహ్మణ బిడ్డకు సంబంధించిన చిత్రాన్ని నాయిబ్రాహ్మణ సంఘాలు ప్రత్యేక బాధ్యత తీసుకోని పనిచేయాలని ఈ సందర్భంగా కోరారు, మార్చ్ 3వ తేదిన ఈ చిత్రం ధియేటర్‌లలో రిలీజ్ అవుతుందని, ప్రతి ఒక్క నాయి బ్రాహ్మణులు కుటుంబ సమేతంగా చిత్రాన్ని చూడాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో మంగళి సుధాకర్, మంగళి అరుణ్ కుమార్, మంగలి శ్రీనివాస్ తధితరులు పాల్గొన్నారు,

## వైద్య విద్యార్థి ఆత్మహత్యకు కారకుడైన సైఫ్‌ను బహిరంగంగా ఉరితీయాలి

**షాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :**

వైద్య విద్యార్థి ఆత్మహత్యకు కారకుడైన సైఫ్‌ను బహిరంగంగా ఉరితీయాలని టీఎస్ఎస్‌వో రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మినివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. మంగళవారం హైతాబాద్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ ప్రీతినాయక్ మృతి చెందడడంతో నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ర్యాగింగ్ పాల్పడిన నిందితుడిని బహిరంగంగా ఉరితీయాలని, మెడికో ప్రీతి ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. రాష్ట్రంలో తరుచూ వెలుగు చూస్తున్న ర్యాగింగ్ విష సంస్కృతిని నిషేధించేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు అనిల్‌కుమార్‌యాదవ్, రవీందర్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



హైతాబాద్ పాఠశాలలో శ్రద్ధాంజలి ఘటిస్తున్న నాయకులు, విద్యార్థులు

## కొత్తపల్లి కాంగ్రెస్ గ్రామశాఖ నూతన కార్యవర్గం ఎన్నిక



కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ సమావేశంలో పాల్గొన్న నాయకులు

**యాచారం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మస్కు నర్సింహ, వర్కింగ్ ప్రెసిడెట్ మోటె శ్రీశైలం పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం నూతన గ్రామ కమిటీని, యూత్ కాంగ్రెస్ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా ఎండి అని, ఉపాధ్యక్షులుగా ఈగ లింగారెడ్డి, కార్యదర్శిగా కొండాపురం కృష్ణ, సహాయ కార్యదర్శిగా తలారి వెంకటయ్య, కోశాధికారిగా కంపాలపల్లి మంగయ్య, సలహాదారులుగా బిల్లంపల్లి వెంకటయ్య, కొండాపురం రానారిర్ధ వెంకటయ్య, కావాంజిలయ్య, కొండాపురం యాదయ్యలను ఎన్నుకున్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా కారే కుమార్, తలారి మహేందర్, సహాయ కార్యదర్శిగా గుడ్ల మహేష్, కోశాధికారిగా గుడ్లు సంజీవ, బైండ్ల రవీందర్, ప్రచార కార్యదర్శి పోతే వంశీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మహాలింగాపురంలో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :**

శంకర్‌పల్లి మండలం మహాలింగాపురంలో 1996-97 సంవత్సరంలో గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. అందరూ ఒకే వేదికపై చేరి ఒకరినొకరు ఆప్యాయతగా పలకరించుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ఆనాడు తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఏపిఓ



కూలీలతో మాట్లాడుతున్న ఏపిఓ ప్రవల్లిక

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 28,(ప్రభాతవార్త):**

జిల్లెడు చౌదరిగూడ మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపిఓ ప్రవల్లిక పరిశీలించారు. మంగళవారం చౌదరిగూడ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆమె పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ప్రతి రోజు కూలీలు తమ కొలతల ప్రకారం పనులు చేయాలని తెలిపారు. మాస్టర్‌లో కూలీలు ప్రతి రోజు హాజరు వేసుకోవాలని తెలిపారు. వెసవి కాలంలో ఎండలు పెరుగుతుండడం వల్లన ఉదయం సమయంలో పనులు చేయాలని తెలిపారు. రైతుల పొలాల్లో భూ అభివృద్ధి పనులు చేసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో అనేక పనులు ఉన్నాయని అర్హులైన రైతులు పూర్తిగ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టేంట్ ఉమావతి, తదతరులు ఉన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 28,(ప్రభాతవార్త):**

జిల్లెడు చౌదరిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు అత్తగారు వెంకటమ్మ అకస్మితంగ మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ మండలంలోని రావిర్యాల గ్రామానికి చెరుకుని అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ కుటుంబానికి ఎల్లప్పుడు అండగ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొందుర్గు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బీసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమెల్సీగా ప్రొఫెసర్ అర్రం వినేయ్ బాబాను గెలిపించాలి



**మొయినాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :**

ఉపాధ్యాయ ఎమెల్సీగా ప్రొఫెసర్ అర్రం వినయ్ బాబును భారి మెజార్టీతో గెలిపించాలి, చేవెళ్ల వికారాబాద్, బంట్వారం, గురుకుల పాఠశాల మరియు కళశాలలో జోరుగా ఉప్పు సత్యనారాయణ ఆధ్వర్యంలో విస్తృతంగా ఎమెల్సీ ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు, మంగళవారం మొయినాబాద్ మండలంలోని తోల్కట్ట, ఎత్బార్‌పల్లి గ్రామ రెవెన్యూలోగల తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు డిగ్రీ కళశాల ఉపాధ్యాయులను కలిసి హైద్రాబాద్,రంగారెడ్డి జిల్లాల ఉపాధ్యాయ ఎమెల్సీగా పోటి చేస్తున్న స్వతంత్ర అభ్యర్ధి ప్రొఫెసర్ అర్రం వినయ్ బాబును భారి మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహబూబ్‌నగర్, హైద్రాబాద్,రంగారెడ్డి జిల్లాల ఉపాధ్యాయ ఎమెల్సీగా పోటి చేస్తున్న స్వతంత్ర అభ్యర్ధి ప్రొఫెసర్ అర్రం వినయ్ బాబును భారి మెజార్టీతో గెలిపించాలని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం విజ్ఞప్తి చేసింది, ఎన్నికల కమీషన్ ప్రొఫెసర్ వినేయ్‌బాబుకు బ్యాలెట్ పేపర్ పై సీరియల్ నెంబర్ 5ను కేటాయించిందని సంఘం వివరించింది. ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ శర్మ, చేవెళ్ల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, బంట్వారం ప్రిన్సిపాల్ ఉషారాణి, తధితరులు పాల్గొన్నారు, అనంతరం అభ్యర్ధి వినేయ్ బాబుకు మద్దతుగా చేవెళ్ల, వికారాబాద్, బంట్వారం, అధ్యాపక సిబ్బందితో కలిసి ప్రొఫెసర్ అరుణ్, వినయ్ బాబు కరపత్రాన్ని విడుదల చేశారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**తలకొండపల్లి ఫిబ్రవరి28,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన జోలం కృష్ణయ్య అనారోగ్యంతో మరణించారు.ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రేణురెడ్డి మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 2వేల రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కృష్ణయ్య మచ్చేందర్ ఉప సర్పంచ్ బాలస్వామి రాజేందర్ రాజు,అశోక్,గురువయ్య వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో :** మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన జోలం కృష్ణయ్య మృతి చెందిన విషయం వైస్ ఎంపిపి మ్యాక శ్రీనివాస్ రెడ్డి ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతిని కుటుంబానికి ( ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ..ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 30 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మ్యాక శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ దుబ్బ మైసయ్య,తదితరులు పాల్గొన్నారు.

**మృతుడి కుటుంబాన్ని పరామర్శించి శ్రీనివాస్ యాదవ్**

మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన జోలం కృష్ణయ్య మరణిచడంతో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం ఇటీవల మరణించిన బచ్చలకూర నరేందర్ కుటుంబ సభ్యులను మరియు సాకలి పెంటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయ్యమ్మ వెంకటయ్య,బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ బాలస్వామి,నాయకులు కృష్ణయ్య యాదవ్,రేణురెడ్డి,ఎదుల రాజు, మహేష్ నేత,గురువయ్య,తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం

**తలకొండపల్లి ఫిబ్రవరి28,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోకి చుక్కాపూర్ గ్రామపంచాయతీలోని కల్కి దోన వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవానికి రావాలని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఎంపి రాములుకి ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి కలిసి ఆహ్వానించారు.వారిని కలిసిన వారిలో ఎండోమెంట్ ఈఓ మోహన్ రావు,వేణుగోపాల స్వామి టెంపుల్ పురోహితుడు కృష్ణమూర్తి శర్మ, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎంపి రాములుకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం

# వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

-గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యత కల్పించాలి
-హరితహారం మొక్కలు ఎండిపోతే సిబ్బందిపై చర్యలు తప్పవు
-అధికారుల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



కొడంగల్‌లో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్



సమావేశానికి హాజరైన వివిధ శాఖల అధికారులు

**కొడంగల్, ఫిబ్రవరి 28ప్రభాతవార్త**

రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎక్కడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.మంగళవారం కొడంగల్ పర్యటన సందర్భంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ హాల్‌లో ఎంపీడీఓ పాండు,మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమారెడ్డిలతో సంభందిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు అన్ని గ్రామ పంచాయతీల్లో మొదటి ప్రాధాన్యతగా పారిశుద్ధ్యం పనులు చేపట్టాలన్నారు.గ్రామాల్లోని రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.ప్రతిరోజు మురికి కాలువలను పరిశుభ్రం చేసి నీరు నిల్వ ఉండకుండా ఉంచాలన్నారు.రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు.వేసవిలో గ్రామపంచాయతీల్లోని ప్రతి హ్యాబిటేషన్‌కు మిషన్ భగీరథ సాగునీరు సమృద్ధిగా అందించాలన్నారు.మిషన్ భగీరథ నీరు అందకుంటే ప్రత్యామ్నాయ మార్గాలు ఇప్పటి నుంచే చూసుకొని వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి మూడు రోజులకోసారి క్లోరినేషన్ చేయాలని, నీరు సక్రమంగా అందించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.హరితహారంలో నాటిన మొక్కలు వేసవికాలంలో చనిపోకుండా చూడాలని,ప్రతిరోజు ట్యాంకర్ల ద్వారా నీరు పట్టాలన్నారు.మొక్కలు ఎండిపోతే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.నర్సరీల్లో లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలని,ఖాళీ బ్యాగులు కనిపించరాదని అన్నారు.అన్ని వైకుంఠధామాలను వినియోగంలోకి తీసుకురావాలని,మరుగుదొడ్లు,నీటి సదుపాయాలు కల్పించాలని సూచించారు.వైకుంఠధామాల్లో ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలు పెంచి అందంగా తీర్చిదిద్దాలన్నారు.గ్రామాల్లో తడిపొడి చెత్తను 100శాతం సేకరించి కంపోస్టు షెడ్ల ద్వారా ఎరువుల తయారీ చేపట్టాలని సూచించారు.తెలంగాణా క్రీడా ప్రాంగణాలు,పల్లె ప్రకృతి వనాలను అందంగా తీర్చిదిద్ది ఇందులోకి వచ్చే వారికి అహ్లాదకర వాతావరణం ఏర్పడాలన్నారు.ప్రభుత్వ కార్యాలయాల ఆవరణల్లో ఉన్న మొక్కలను ప్రతిరోజు నీరు పోసి సంరక్షించాలని,అవెన్యూ ప్లాంటేషన్ వద్ద పిచ్చి మొక్కలు తగలబడకుండా చూసుకోవాలన్నారు.గ్రామాల్లో ట్యాక్స్ కలెక్షన్ 100శాతం పూర్తి చేయాలని సూచించారు.రేషన్ షాపుల ద్వారా నిర్ణీత సమయంలో ప్రజలకు సరుకులు అందే విధంగా చూడాలన్నారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని,పాఠశాలల్లో విద్యార్థులకు మంచి విద్యను అభ్యసించాలని,ప్రతి ఒక్కరు సమయ పాలన పాటించాలని సూచించారు.పాఠశాలల్లో మెనూ ప్రకారం మిడ్ డే మీల్స్ అందించాలని,పిల్లల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.గ్రామాల్లో నాణ్యమైన నిరంతర విద్యుత్ అందిస్తు ప్రమాదకర స్థంబాలు,తీగలను గుర్తించి ఎప్పటికప్పుడు ప్రమాదాలు జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు.ఉపాధిహామీ పథకం కింద ప్రతి గ్రామపంచాయతీలో లేబర్ మొబిలైజేషన్ పక్కాగా జరుగాలన్నారు. ఎన్ఆర్ ఈజీఎస్ కింద చేపట్టే పనులు గ్రామానికి ఉపయోగకరంగా ఉండాలని సూచించారు.పంచాయతీరాజ్,ఆర్అండ్‌బీ,ఇంజనీరింగ్ అధికారులు అన్ని పనులు చేపట్టి పూర్తి చేయాలన్నారు.అవసరమైన ఇసుక అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.సీసీ రోడ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అధికారులు అందరూ సమయ పాలన పాటిస్తూ విధులకు హాజరుకావాలని, అటెండెన్స్ యాప్‌ను తప్పకుండా వాడాలని ఆదేశించారు.తిరిగి తాను మళ్ళీ కొడంగల్‌కు వచ్చినప్పుడు కొనసాగుతున్న ఆయా అభివృద్ధి పనులను పరిశీలించడం జరుగుతుందని,బాగా చేసిన వారిని అభినందిస్తానని,పని చేయని వారిపై తీవ్ర చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.సమావేశంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కార్మికుల పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలి

- మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికుల సమ్మె



మున్సిపల్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న కార్మికులు.

**తాండూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**

మున్సిపల్ కార్మికులకు పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలని కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం ఏఐటియూసి కార్మిక సంఘం ఆద్వర్యంలో మున్సిపల్ కార్మికులు తమ విధులు ముగించుకొని మున్సిపల్ కార్యాలయం ముందు టోకన్ సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని చోట్ల కార్మికులకు ప్రభుత్వం పెంచిన వేతనాలను అమలు చేస్తుంటే తాండూరు మున్సిపల్ కార్యాలయంలో మాత్రం అమలు చేయడం లేదని అన్నారు. రెండేళ్లుగా కార్మికులకు పెంచి వేతనాలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసరాల ధరలు, చాలి చాలని వేతనాలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. అంతేకాకుండా 18మంది కార్మికులకు వేతనాలు చెల్లించకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని వాపోయారు. అధికారులు, పాలకులు కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవరిస్తూ జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు గోపాల్, వీరేశం, భూపతి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలు



ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమోంటో అందజేస్తేన్న అధికారులు.



ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం



వైజ్ఞానిక దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థినులు

**తాండూరు పట్టణంలో**

**తాండూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** నేటి పోటీ తత్వంలో విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని వికారాబాద్ జిల్లా సైన్ ఫేర్ అధికారి విశ్వేశ్వర్ అన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలోని క్రిష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్‌లో ఎడ్యుకేషనల్ ఫేర్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సైన్స్ ఫేర్ అధికారి విశ్వేశ్వర్, విశిష్ఠ అతిథులుగా శ్రీ పోట్లీమహారాజ్ దేవాలయం ఎగ్జిక్యూటీవ్ అధికారి కోమల్, చైర్మన్ రాజన్‌గౌడ్, లీడ్ స్కూల్ డైరెక్టర్ శ్రీవాస్తవ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే విద్యార్థులకు సమాజం పట్ల గౌరవం, మానవతా విలువలు, మంచి, చెడు తెలుసుకునే విదంగా విద్యాబోధన కొనసాగించాలని సూచించారు. అనునిత్యం విద్యతోనే కుస్తీ పట్టకుండా అన్ని రంగాల్లో రాణించేలా విద్యార్థులను తీర్చి దిద్దాలని సూచించారు విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఎద్యుకేషనల్ ఫేర్‌లు ఎంతగానో ఉపయేగపడుతాయని అన్నారు. అంతకు ముందు పాఠశాల విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలను వారు తిలంకించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రదర్శనలు, అంశాలలో ఎలాంటి తడబాటు లేకుండా వివరించారు. విద్యార్థులు మేదస్సుకు, ప్రదర్శించిన అంశాలను పరిశీలించి అభినందించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు, వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులను అభినందిస్తూ వారికి మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మల్లెపల్లి వెంకటేశం, ప్రిన్సిపాల్ ప్రశాంత్, డైరెక్టర్ సతీష్, పాఠశాల ఉపాధ్యాయ బృదం, విద్యార్థుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**కొడంగల్ పట్టణంలో**

**కొడంగల్,ఫిబ్రవరి 28ప్రభాతవార్త :** జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కొడంగల్ పట్టణంలోని మహాత్మాజ్యోతిబాపూలే,నవీన ఆదర్శ ప్లేహైస్కూల్‌తో పాటు పాతకొడంగల్ ప్రాశాలలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాతకొడంగల్ పాఠశాలలో విద్యార్థులకు డ్రాయింగ్,క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు క్రాంతి కుమార్,ఉపాధ్యాయురాలు సంధ్యలు బహుమతులు అందజేశారు.అలాగే నవీన ఆదర్శ ప్లేహైస్కూల్‌లో సీవీరామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన జీవిత చరిత్రను ప్రిన్సిపాల్ నరేష్‌రాజ్ విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు తయారుచేసిన షాట్స్ సైన్స్ పరికరాలు,వివిధ ప్రాజెక్టులు సైన్స్ ఫెయిర్ మేళాలో ప్రదర్శించారు.అలాగే మహాత్మాజ్యోతిభాపూలే పాఠశాలలో విద్యార్థులకు సైన్స్‌కు సంభందించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో బయోలజీ ఉపాద్యాయుడు చంద్రశేఖర్,సురేష్‌కుమార్,అనురాధ,ఎం.లక్ష్మణ్,శ్రీనివాసామూర్తి తదితరులు పాల్గొన్నారు.

**పెద్దేముల్ మండలంలో**

**పెద్దేముల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** భారతీయ శాస్త్రీయ పరిశోధనలో నిరంతరం కృషిచేసి ప్రపంచంలోనే కీర్తి గడించిన వ్యక్తి సివి రామన్ అనిసర్పంచ్ ద్యావరి విజయమ్మ, హెచ్ఎం శాంతప్ప అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్సిబిషన్ అందరిని ఆకట్టుకున్నాయి. వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు శంకర్, రామలింగేశ్వర్‌రావు, మంజులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మెన్ ఎన్.ఎల్లారెడ్డి, ఉపాధ్యాయులు ద్యావరి నరేందర్‌రెడ్డి, సంధ్యారాణి, శ్రీధర్, ప్రవీన్, రాధక్రిష్ణ, నిరంజన్‌రెడ్డి, ఆనందం, యాదగిరి, కిష్టప్ప, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## హాత్ సే హాత్ జోడో యాత్రలో స్పీడ్ పెంచాలి

- గాంధీభవన్‌లో బోస్‌రాజ్ ఆధ్వర్యంలో పాదయాత్రపై సమీక్ష సమావేశం
- షాద్‌నగర్‌లో జోడో యాత్ర జోరుగా సాగుతుందన్న వీర్లపల్లి శంకర్



కాంగ్రెస్ అగ్రనాయకుల సమావేశంలో పాల్గొన్న వీర్లపల్లి శంకర్.

**షాద్‌నగర్, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త) :**

రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రను మరింత స్పీడ్‌గా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న ఉద్దేశ్యంలో మంగళవారం గాంధీభవన్‌లో బోస్‌రాజ్ అధ్యతన ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య కాంగ్రెస్ నాయకులతో పాటు షాద్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జీ, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో ఫోన్లో మాట్లాడుతూ... హాత్ సే హాత్ జోడో అభియన్ పాదయాత్రకు సంబంధించి పలు విషయాలు చర్చించడం జరిగిందని, ముఖ్యంగా ఈ పాదయాత్రను ప్రజల్లోకి మరింత స్పీడ్‌గా తీసుకెళ్లాలడానికి తీసుకోవాల్సి న పలు విషయాలపై చర్చించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నామని, అధికారంలోకి వచ్చాక వారి సమస్యలను తప్పకుండా తీర్చుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు కళానైపుణ్యాన్ని పెంచుకోవాలి



విద్యార్థుల ప్రదర్శనలను తిలకిస్తున్న రవిశంకర్.

**తాండూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**

విద్యార్థులు చదువుతో పాటు వారిలో దాగి ఉన్న కళానైపుణ్యాన్ని మరింత పెంపొందించుకోవాలని సీనియర్ జర్నలిస్టు శెట్టి రవిశంకర్ పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని క్రిష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాలలో మూడు రోజుల పాటు ఎడ్యూకేషనల్ సైన్స్ ఫేర్‌ను నిర్వహించారు.. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎడ్యూకేషనల్ ఫేర్‌ను సీనియర్ జర్నలిస్టు శెట్టి రవిశంకర్ సందర్శించారు. విద్యార్థులు వారి మేదస్సుతో ఏర్పాటు చేసిన వివిద ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. ఆయా ప్రదర్శణలకు సంబందించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు మనదేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సి అవసరం ఉందని అన్నారు. క్రిష్ణవేణి పాఠశాల యాజమాన్యం విద్యార్థుల మేదస్సును వెలికితీసేందుకు పాఠశాలలో ఎడ్యూకేషనల్ ఫేర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. పాఠశాల దశనుంచే విద్యార్థులు చక్కగా చదువుకొని సమాజానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్, డైరెక్టర్ సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

-పత్తి క్వింటాలుకు రూ. 10 వేలు గిట్టుబాటు ధర కల్పించాలి
-తూకాలలో మోసాలు చేసేవారిపై కేసులు నమోదు చేయాలి
-జడ్‌పిటిసి ధారాసింగ్



మాట్లాడుతున్న ధారాసింగ్

**పెద్దేముల్, పిబ్రవరి 28, ప్రభాతవార్త:**

అధిక వర్షాలతో పంట నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవలసిన అవసరం ఎంతైన ఉందని జడ్‌పిటిసి ధారాసింగ్ అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ధారాసింగ్ మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరంలో కాస్తోకూస్తో పండిన పత్తికి ధర లేక ఇండ్లల్లో వేసుకొని ధర కోసం రైతులు ఎదురు చూస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం శోయనీయమని అన్నారు. గతంలో సిసిఐ ద్వారా ప్రభుత్వం పత్తిని కొనుగోలు చేసేదని, ప్రస్తుతం ప్రభుత్వం పత్తి కొనలేక నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. పత్తికి గిట్టుబాటు ధరలేక రైతులు అల్లాడుతున్నారని, అందుకు క్వింటాలుకు రూ.10 వేలు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. మిల్లర్లు, దళారులు కుమ్మకై రూ 9 వేలకుపై ఉన్న పత్తిని రూ.7 వేలకు పై చిలుకు కొనుగోలు చేయడం ఏంటని ప్రశ్నించారు. రైతులను దృష్టిలో ఉంచుకొని పత్తిని ప్రభుత్వమే నేరుగా కొనేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తూకాలలో మోసాలు చేసే వారిపై కేసులు నమోదు చేసే విధంగా సంబందిత అధికారులు పర్యవేక్షించి మోసాలను అరికట్టెందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రస్తుతం పత్తి కొనుగోలు చేసిన రైతుల వద్ద నుంచి వన్ పర్సంట్ కమీషన్ తీసుకుంటున్నారని, అలా కాకుండా వారి ఖాతాలో నేరుగా డబ్బులు జమ చేసే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్ గుప్తా, సీనియర్ నాయకులు, న్యాయవాది ఎన్.ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలి



వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న జడ్పీటీసి

**షాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :**

గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించి, మంచి పేరు తీసుకురావాలని జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని పీఆర్ఆర్ మినీ స్టేడియంలో దివంగత నేత పట్నం రాజేంద ర్‌రెడ్డి స్మారకార్థం జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా క్రీడాకారులను పరిచయడం చేసుకున్న అనంతరం వారితో మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంత యువత గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయికి క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడాకారులకు కావాల్సిన అన్ని విధాలుగా మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. దివంగత నేత స్వర్గీయ పట్నం రాజేందర్‌రెడ్డికి క్రీడలంటే ఎంతో ప్రాణమన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి సంవత్సరం జిల్లా స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఈ క్రీడల్లో గెలుపొందిన వారికి నగదుతో పాటు మెమోంటోలు అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు నర్సింగ్‌రావు, శ్రీనివాస్ గౌడ్, రాజేందర్‌గౌడ్, మల్లికార్జున్‌గౌడ్, రమేష్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం



కరేంగూడ గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ కౌకుట్ల గోపాల్‌రెడ్డి

**కీసర, ఫిబ్రవరి28, ప్రభాతవార్త:**

కరేంగూడ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని సర్పంచ్ కౌకుట్ల గోపాల్‌రెడ్డి అన్నారు.మంగళవారం ఎంజిఎన్ఆర్ఈజిఎస్ 10 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు.గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి వార్డు సభ్యుల సహకారం ఎంతైనా అవసరం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోడపట్ల మాధవరెడ్డి,వార్డు సభ్యులు దేశం పరమేష్‌గౌడ్,కందాడి ఉమకృష్ణరెడ్డి,కో ఆప్షన్ సభ్యులు కందాడి శివరాంరెడ్డి, కందాడి అంజిరెడ్డి,దేశం లక్ష్మ,నాయకులు మంచాల ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పటేల్ వీర్‌శెట్టి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంటు ప్రారంభం

**పెద్దేముల్, పిబ్రవరి 28, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం ఇందూరులో ఈ నెల 1వ తేది (నేడు) బుదవారం నుంచి పటేల్ వీర్‌శెట్టి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంటును యంపిటిసి పటేల్ ప్రవీన్‌కుమార్ అధ్వర్యంలో ప్రారంభించనున్నట్లు ఆర్గనైజర్స్‌రాజు, అశోక్, వెంకట్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఇందూరులో ఉదయం 10-00 గంటలకు ప్రారంభమయ్యే క్రికెట్ టోర్నమెంటులో ప్రథమ బహుమతి రూ. 50 వేలతో పాటు ట్రోఫి, ద్వితీయ బహుమతి రూ. 25 వేలతో పాటు ట్రోపి అందజేయనున్నట్లు తెలిపారు. అంతెగాకుండా బెస్ట్ బోలర్ ట్రోఫి,బెస్ట్ బ్యాట్స్‌మెన్,మ్యాన్ ఆఫ్‌ది సిరిస్ ట్రోఫి అందచేస్తామని వారు తెలిపారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

-మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి,మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి

**కొడంగల్,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

పేదల పెన్నిదిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి వారి 43వ వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే ఆర్.గురునాథ్‌రెడ్డి,మున్సిపల్ చెర్మెన్ జగదీశ్వర్‌రెడ్డి,మున్సిపల్ వైస్‌చెర్మెన్ ఉషారాజేందర్‌లు అన్నారు.మంగళవారం కొడంగల్ పట్టణంలోని బాలాజీనగర్‌లో గల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలతో కలిసి వారు శ్రీవారి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను విడుదల చేశారు.తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుసంధానంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో మాదిరిగానే వైఖానస ఆగమశాస్త్ర ప్రకారం కొడంగల్ శ్రీవారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.మార్చి 17 నుంచి 27వ తేది వరకు రోజుకో వాహనంపై శ్రీవారు ఊరేగుతు భక్తులకు దరశన భాగ్యం కల్పిస్తారని పేర్కొన్నారు.అంతేగాక ఈనెల 23న స్వామివారి విశేష అలంకరణలతో గరుడ వాహనం ఊరేగింపుతో పాటు బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక ఆకర్శణగా నిలచే లంకాదహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్ తెలిపారు.కార్యక్రమంలో పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త,దూప దీప నైవేద్య అర్చక సంఘం(డీడీఎన్ఎస్) జిల్లా అద్యక్షులు లోకూర్తి జయతీర్థాచారీ అలయ అర్చకులు రామస్వామిలతో పాటు ఆలయ ధర మ్కర్తలు నందారంచ రత్నం,బాలప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీవారి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

## అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యం: చైర్‌పర్సన్



ఇడబ్ల్యుఎస్‌కాలనీలో కంటివెలుగు శిభిరాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేని విధంగా కంటివెలుగు కార్యక్రమాన్ని చేపట్టి అంధత్వ నివారణకు కృషి చేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్ పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 10వ వార్డుకు సంబంధించి రెండోవిడత కంటివెలుగు 28వ రోజు శిభిరాన్ని మంగళవారం ఆమె పరిశీలించారు. ఉర్దూమీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన శిభిరంలో వైద్యులు నే త్ర పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్లజోళ్లను అందజేశారు. చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్‌లతో కలిసి కంటివెలుగు శిభిరాన్ని సందర్శించారు. 18 సంవత్సరాలు పైబడిన వారు కంటి పరీక్షలు చేయించుకొని దృష్టిలోపాలను తీర్చుకోవాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ కుతాడి రవీందర్, పిహెచ్ఎన్ విమల, అప్తమాలజిస్ట్ శిరీష, ఎఎన్ఎంలు విజయ, రాజేశ్వరీ, ఆశావర్కర్లు లక్ష్మి, మేఘమాల, కాలనీ అద్యక్షులు కేశవపట్నం అంజనేయులు, నాయకులు బర్ల రాధాకృష్ణ, సోమసాని వెంకటేశ్, నాగభూషణం, మారం లక్ష్మారెడ్డి, శశిధరణ్, శివరాత్రి సురేశ్‌తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

**బషీరాబాద్,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:**

బషీరాబాద్ ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం.మండల కేంద్రంలోని ఎస్‌బిఐ బ్యాంక్ వద్ద ఖాతాదారులకు ఆన్ లైన్ మోసాలపై అవగాహన కల్పించారు.అనంతరం అక్కడి నుండి నావంద్గీ రైల్వే స్టేషన్ దగ్గర వాహన చోదకులకు రోడ్డు భద్రత తగు జాగ్రత్తల గురించి తెలియజేస్తూ,ఆన్ లైన్ మోసాలపై ప్రయాణికులకు వాహనదారులకు తగు సూచనలు చేశారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగట్టాలి

- బిఎస్‌పి జాతీయ కోఆర్డీనేటర్ రాంజీ గౌతమ్

**తాండూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరును ఎండగట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ కోఆర్డీనేటర్, రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్ అన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలోని వైట్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో బహెజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి) రాష్ట్ర కోఆర్డినేటర్ బోయిని చంద్రశేఖర్ ఆద్వర్యంలో బిఎస్‌పి పార్టీ తాండూరు నియోజకవర్గ బూత్ కమిటీల సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు, పార్టీ జాతీయ కోఆర్డీనేటర్ రాంజీ గౌతమ్, విశిష్ఠ అతిథిగా తెలంగాణ రాష్ట్ర చీఫ్ కోఆర్డీనేటర్ మంద ప్రభాకర్ తదితరులు హజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరును ఎండగట్టారు. బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డీనేటర్ పలసుపుల బాలస్వామి, వెంకటేష్ చవాన్, గొల్ల సతీష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దయానందరావు, తాండూరు నియోజకవర్గ అధ్యక్షులు అరుణ్‌రాజ్, సీనియర్ జిల్లా నాయకులు దొరశెట్టి సత్యమూర్తి, జిల్లా, మండల స్థాయి నాయకులు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న బిఎస్‌పి జాతీయ కోఆర్డీనేటర్ రామ్‌జీ గౌతమ్.